# నమస్తే తెలంగాణ
DISTRICT SUPPLEMENT

# వరంగల్ హనుమకొండ

ఆదివారం 29 అక్టోబర్ 2023
SUNDAY, OCTOBER 29, 2023
WARANGAL HANUMAKONDA
పేజీలు : 16 PAGES


### కేయూ భూములు అమ్ముకున్న నాయినికి టికెట్టా..?

- కాంగ్రెస్‌లో కొత్తగ వచ్చినవారికి టికెటిచ్చి నన్ను పక్కన బెట్టారు
- నాకు టికెట్ ఇవ్వకుంటే ఆరు నియోజకవర్గాల్లో పార్టీ దెబ్బ తినడం ఖాయం
- వరంగల్ పశ్చిమలో వినయ్‌భాస్కర్‌కు నాకే పోటీ
- రెండురోజుల్లో భవిష్యత్ కార్యాచరణ
- కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జంగా రాఘవరెడ్డి

### తడిగుడ్డతో గొంతు కోసింది

- నయవంచక కాంగ్రెస్
- ఇక్కడి వారు అసమర్థులా?
- హుస్నాబాద్ ఆత్మగౌరవం వదిలేద్దామా..?
- ఇంట్లో ఉన్నవాన్ని పిలిచి కండువా కప్పి మోసం చేశారు
- కార్యకర్తల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే అల్గిరెడ్డి ప్రవీణ్‌రెడ్డి



బీఆర్ఎస్ స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతూ అభ్యర్థి కడియం శ్రీహరిని గెలిపించాలని కోరుతున్న మంత్రి హరీశ్‌రావు

*కష్ట కాలంలో పార్టీని కాపాడుకున్నవారిపైనే కాంగ్రెస్ అధిష్టానం భస్మాసుర 'హస్తం' పెట్టిందని ఆ పార్టీ టికెట్ ఆశించి భంగపడినవారిలో అసంతృప్తి భగ్గుమంటున్నది. ఎప్పటినుంచో ఉన్నవాళ్లను కాదని, నిన్నమొన్న చేరిన వారికి టికెట్లు ఎలా ఇస్తారంటూ తీవ్రస్థాయిలో అసమ్మతి రేగుతున్నది. కాంగ్రెస్ రెండో జాబితా ప్రకటన అనంతరం ఎక్కువ స్థానాల్లో కలకలం రేగింది. నిరసనలు, నినాదాలు, వ్యతిరేక నిర్ణయాలు, రాజీనామాలు కొనసాగుతున్నాయి. '24గంటల్లోగా టికెట్ కేటాయించకుంటే తాడోపేడో తేల్చుకుంటాం.. అవసరమైతే స్వతంత్రంగా బరిలోకి దిగుతా'మని అల్టిమేటం జారీ చేసేదాకా పరిస్థితి వెళ్లింది.*

- వరంగల్, అక్టోబర్ 28 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)

# కాపాడుకున్నోళ్లపై భస్మాసుర హస్తం

- మధ్య పేజీలో

## సీనియర్లను కాదని కొత్తవాళ్లకు పీఠం

- టికెట్ల కేటాయింపుపై తీవ్ర అసమ్మతి సెగలు
- పరకాలలో ఇనగాల.. పశ్చిమంలో జంగా ఫైర్
- అనుచరులతో మీటింగులు.. సొంతంగా పోటీకి అడుగులు
- ఇనగాల ఇంటికి వెళ్లిన రేవూరి.. కలిసేందుకు నిరాకరించిన వెంకట్రామ్‌రెడ్డి
- రేవూరికి వ్యతిరేకంగా ఇనగాల అనుచరుల నినాదాలు
- అధిష్టానం తరఫున వెళ్లిన స్వర్ణ, నాయిని
- హుస్నాబాద్‌ను పొరుగోళ్లకు ఇస్తారా అంటూ అల్గిరెడ్డి ఆగ్రహం
- బీసీలకు మొండి 'చెయ్యి'పై కేయూ విద్యార్థుల మండిపాటు



# స్టేషన్‌ఘన్‌పూర్ గులాబీ కంచుకోట

12

- కాంగ్రెస్ హయాంలో స్టేషన్‌ఘన్‌పూర్ ఎట్లుండె.. ఇప్పుడెట్లున్నది ప్రజలు ఆలోచించాలె
- గోదావరి జలాలతో ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేసిన బీఆర్ఎస్‌ను మరోసారి ఆశీర్వదించాలె
- కడియం శ్రీహరిని భారీ మెజారిటీతో గెలిపించాలె
- రాజయ్య, కడియం కలిసిపోయి ఇక్కడ గెలుపు ఖాయమైంది
- రాష్ట్ర మంత్రి తన్నీరు హరీశ్‌రావు
- స్టేషన్‌ఘన్‌పూర్‌లో నియోజకవర్గ స్థాయి ఆత్మీయ సభ
- హాజరైన మంత్రులు ఎర్రబెల్లి, సత్యవతి

*స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గం బీఆర్ఎస్ కంచుకోట అని.. ఇక్కడ ఎగిరేది గులాబీ జెండానేనని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు స్పష్టం చేశారు. స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి కడియం శ్రీహరి ఆధ్వర్యంలో స్టేషన్‌ఘన్‌పూర్‌లో శనివారం సాయంత్రం నిర్వహించిన బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ హయాంలో స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గం ఎట్లుండేది.. ఇప్పుడెలా ఉందో ఆలోచించాలని ప్రజలను కోరారు. అభివృద్ధి ఇలానే కొనసాగాలంటే బీఆర్ఎస్ అభ్యర్థి కడియం శ్రీహరిని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే రాజయ్య, కడియం శ్రీహరి కలిసిపోయి ఇక్కడ బీఆర్ఎస్ గెలుపు ఖాయమైందని ధీమా వ్యక్తం చేశారు.*

- స్టేషన్‌ఘన్‌పూర్/జఫర్‌గఢ్/చిల్పూరు, అక్టోబర్ 28



కాజీపేట : ఎన్నికల ప్రచారం చేస్తున్న ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్

## అభివృద్ధి నిరోధకులను ఇంటికి రానివ్వొద్దు

10లో

- కేసీఆర్ పాలనే రాష్ట్రానికి రక్షణ
- బీఆర్ఎస్‌తోనే తెలంగాణ సుభిక్షం
- పశ్చిమలో గులాబీ జెండా ఎగురడం ఖాయం
- ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్
- కాజీపేటలో ఇంటింటి ప్రచారం

## రేవూరికి టికెట్ ఇచ్చుడేంది?

- నిన్నకాక మొన్నొచ్చినవారికి సీటా..
- పార్టీ కోసం పనిచేసేవారికి కాంగ్రెస్‌లో గుర్తింపు లేదు
- 2ఏండ్లుగా పరకాలలో పార్టీని కాపాడుతున్నా..
- అవసరమైతే కాంగ్రెస్‌కు రాజీనామా చేస్తా.. స్వతంత్ర అభ్యర్థిగా బరిలో ఉంటా..
- కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, పరకాల నియోజకవర్గ ఇన్‌చార్జి ఇనగాల వెంకట్రామ్‌రెడ్డి
- హనుమకొండలోని తన నివాసంలో అనుచరులు, ముఖ్యనాయకులతో సమావేశం